క్లుప్తంగా

ఆర్డీఓ కార్యాలయానికి స్థలం కేటాయింపు

శ్రీకాళహస్తి: తిరుపతి జిల్లాలో శ్రీకాళహస్తిని నూతన జిల్లాగా కేటాయించి ఆర్డీఓను నియమించారు. అయితే శ్రీకాళహస్తి మార్కెట్ యార్డు భవనంలో తాత్కాలిక భవనంలో విధులు నిర్వహిస్తున్నారు. అయితే 77వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా జెండావందనం సమర్పణ కార్యక్రమంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సొంతభవనం ఆర్డీఓ కార్యాలయానికి భవనం ఏర్పాటు చేస్తే ఆర్డీఓ రామారావు ఎమ్మెల్యేను కోరగా చిలక మహాలక్ష్మి ఆలయ సమీపంలో ఉన్న 2.50 ఎకరాల ప్రభుత్వ భూమిని, ఆర్డీఓ కార్యాలయానికి కేటాయించే విధంగా చర్యలు చేపడతామని, త్వరలో భూమిపూజ చేసి నిర్మాణ పనులు కూడా చేస్తామని తెలిపారు.

నేడు గాజులమండ్యంలో గడప గడపకు ..

రేణిగుంట: మండలంలోని గాజులమండ్యంలో బుధవారం సాయంత్రం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందని గ్రామ సర్పంచ్ గంగారి రమేష్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ద్వారా చేకూరిన లబ్ధి గురించి అడిగి తెలుసుకుంటారని చెప్పారు. అలాగే ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు హాజరవుతారన్నారు.

విద్యాసామగ్రి పంపిణీ



విద్యార్థులకు విద్యాసామగ్రిని పంపిణీ చేస్తున్న మన్యం శ్రీనివాసులురెడ్డి

రేణిగుంట: మండలంలోని తారకరామానగర్ స్కూల్ విద్యార్థులకు మంగళవారం తారకరామానగర్ ఇన్‌చార్జ్ మన్యం శ్రీనివాసులురెడ్డి రైటింగ్ ప్యాడ్లు, విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. స్కూల్‌లో జరిగిన స్వాతంత్య్ర వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం పాఠశాలలోని 600మంది విద్యార్థులకు ప్యాడ్లు, విద్యా సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కన్నయ్య, కృష్ణమూర్తి, రాజేష్, స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు వితరణ



విద్యార్థినులకు ప్లేట్లు అందిస్తున్న సుమన్

నారాయణవనం: మండలంలోని భీమునిచెరువు ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు జెడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యుడు సుమన్‌కుమార్ రూ.15 వేల విలువైన స్టీల్ ప్లేట్లు, గ్లాసులను అందజేశారు. మంగళవారం ఉదయం పాఠశాలలో జరిగిన జండా పండుగలో ఎంపీపీ దివాకర్‌రెడ్డి, సచివాలయాల జేసీఎస్ చైర్మన్ బాబుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చదువుకు తొలి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఇంగ్లిష్ మీడియం చదువులు, డిజిటల్ క్లాస్ రూములు, పౌష్టికాహారం అందిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓలు ప్రభాకర్‌రాజు, గోవిందస్వామి, సర్పంచ్‌లు మురుగేశం, స్వర్ణ పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో దేవదాయ శాఖ కమిషనర్



ముక్కంటి దర్శనానికి వెళ్తున్న సత్యనారాయణ

శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని మంగళవారం రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ దర్శించుకున్నారు. ఆలయ దక్షిణ గోపురం వద్ద పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఈఓ సాగర్‌బాబు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధి వద్ద వేదపండితులు ఆశీర్వచనం ఇచ్చి స్వామి, అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

గంగమ్మకు పాలాభిషేకం



అలంకరణలో అమ్మవారు

రేణిగుంట: మండలకేంద్రంలో గంగమ్మజాతర నిర్వహణకు సంబంధించి మంగళవారం అంకురార్పణ జరిగింది. ఆలయ చైర్మన్ సోలా మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం సుమారు 300 మంది మహిళలు ఎర్రదుస్తులు ధరించి వేపాకు చుట్టిన పాలకుండను నెత్తిన పెట్టుకుని నడివీధి గంగమ్మ వద్దకు చేరుకున్నారు. పాలకుండలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి పాలాభిషేకం చేశారు. రాత్రి జాతర చాటింపు జరిగింది. ఆలయ ధర్మకర్తలు పాల్గొన్నారు.

జయహో భారత్



జెండా వందనం చేస్తున్న న్యాయమూర్తి బేబీరాణి



శ్రీకాళహస్తి: జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, ఆర్డీఓ రామారావు

- శ్రీకాళహస్తి నియోజకవర్గ వ్యాప్తంగా రెపరెపలాడిన మువ్వన్నెల పతాకం
- స్వాతంత్య్ర యోధులకు నివాళులు
- అంతటా అంబరాన్నంటిన స్వాతంత్య్ర వేడుకలు

శ్రీకాళహస్తి: నియోజవకవర్గవ్యాప్తంగా వాడవాడలా మువ్వన్నెల పతాకం రెపరెపలాడింది. 77వ సంవత్సరంలోకి అడుగు పెడుతుండడంతో జెండా పండుగ వేడుకగా జరిగింది. అందులో భాగంగా పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి జెండాను ఎగురవేసి వందనాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ ఎందరో స్వాతంత్య్ర సమరయోధులు పోరాట ఫలితమే నేడు మనం పీల్చుతున్న స్వేచ్ఛావాయువులు అన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని వివరించారు. కార్యక్రమంలో ఆర్డీఓ రామారావు తదితరులు పాల్గొన్నారు. అలాగే శ్రీకాళహస్తి న్యాయస్థాన భవనంలో సీనియర్ సివిల్‌జడ్జి బేబీరాణి జెండా ఎగురవేసి సాతంత్య్ర పోరాట గొప్పదనాన్ని వివరించారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయ పరిపాలన భవనంలో జరిగిన వేడుకల్లో సీఆర్‌పీఎఫ్ సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. కార్యక్రమంలో పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఈఓ సాగర్‌బాబు, పాలక మండలి సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి భిక్షాలగాలిగోపురం వద్ద గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పెండ్లిమండపం వద్ద జెండా ఎగురవేసి వందన సమర్పణ, ర్యాలీ నిర్వహించారు. అలాగే వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే జాతీయ జెండా ఎగురవేశారు. ఆక్స్‌ఫర్డ్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో 150 అడుగుల జాతీయ జెండాతో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో జాతీయ జెండా ఎగురవేశారు.

తొట్టంబేడులో..

తొట్టంబేడు(శ్రీకాళహస్తి): మండలంలో 77వ స్వాతంత్య్ర వేడుకలు ఘనంగా జరిగాయి. పల్లె నుంచి పట్టణం దాకా మూడు రంగుల త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కాలేజీలు, ప్రైవేటు సంస్థల్లో మువ్వన్నెలా జెండా ఎగురవేసింది. ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, స్కూళ్లు, విద్యాసంస్థల్లో జాతీయ పతాకం ఎగుర వేసి జెండా వందనం చేశారు.

ఏర్పేడులో..

ఏర్పేడు: మండలవ్యాప్తంగా స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మేర్లపాకగ్రామంలో బియ్యపు పవిత్రారెడ్డి, పల్లం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన స్వాతంత్య్ర వేడుకల్లో వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి పాల్గొన్నారు. ఐఐటీ తిరుపతిలో డైరెక్టర్ కేఎస్‌సత్యనారాయణ, ఐసర్‌లో డైరెక్టర్ శాంతన భట్టాచార్య జెండావందనం సమర్పించారు. అలాగే బండారుపల్లిలో అమృత్ సరోవర్ వద్ద ఉపాధిహామీ సిబ్బంది ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. పల్లం హైస్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు 1000 అడుగుల జాతీయ జెండాతో ఆర్‌అండ్‌బీ రోడ్డుపై జెండాతో ర్యాలీ నిర్వహించారు.

రేణిగుంటలో..

రేణిగుంట: మండలకేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో, వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో, రైల్వేస్టేషన్ ఆవరణలో బాపూజీ, కస్తూర్బా గాంధీ విగ్రహాల వద్ద 77వ స్వాతంత్య్ర వేడుకలు సందర్భంగా మండల ఇన్‌చార్జ్ బియ్యపు పవిత్రారెడ్డి జాతీయ జెండా ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. రేణిగుంట విమానాశ్రయంలో ఎయిర్‌పోర్టు డైరెక్టర్ బసవరాజు, సీఎస్ఓ రాజశేఖర్‌రెడ్డి, రేణిగుంట ఎయిర్‌పోర్ట్ సమీపంలోని తిరుపతి ఏపీఐఐసీ జోనల్ కార్యాలయంలో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ చంద్రశేఖర్, రేణిగుంట డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ భవ్యకిషోర్, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా ఎగురవేశారు. అలాగే ఆర్.మల్లవరంలో అమృత్ సరోవర్‌లో భాగంగా ఉపాధిహామీ పథకం ద్వారా నిర్మించిన పాండ్ వద్ద జెండా ఎగురవేశారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో భరతమాతకు పూజలు చేస్తున్న ఆలయ చైర్మన్ అంజూరు



ఐఐటీ కళాశాలలో జెండా ఆవిష్కరిస్తున్న డైరెక్టర్ సత్యనారాయణ



రేణిగుంట వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న బియ్యపు పవిత్రారెడ్డి



తొట్టంబేడు: ఎంపీడీఓ కార్యాలయంలో



డెప్యూటీ సీఎం కే.నారాయణస్వామి చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకుంటున్న శ్రీకాళహస్త ఏపీ టూరిజం మేనేజర్ హరిప్రసాద్‌రెడ్డి



రేణిగుంట విమానాశ్రయంలో ..



పల్లం జిల్లా పరిషత్ పాఠశాలలో 1000 అడుగుల జెండాతో విద్యార్థుల ర్యాలీ

రక్తదాతలు స్ఫూర్తి ప్రదాతలు

శ్రీకాళహస్తి: రక్తదాతలు స్ఫూర్తి ప్రదాతలు అని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఏడుగంగమ్మల ఆలయం వద్ద స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రెస్‌క్లబ్, ప్రధానమంత్రి భారతీయ జన ఔషధీ కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతి రుయా ఆస్పత్రి, శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆస్పత్రి వైద్యసిబ్బంది రక్తదాన శిబిరం నిర్వహించారు. దాతలను అభినందించారు. 60 మంది రక్తదానం చేశారు.



రక్తదాతలను అభినందిస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుందాం

నారాయణవనం: సంస్కృతి, సంప్రదాయాలకు నిలయమైన భారత దేశ గొప్పతనాన్ని ప్రతి ఒక్కరూ చాటి చెప్పాలని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా మంగళవారం స్థానిక కమ్యూనిటీ భవనంలో నా మట్టి–నా దేశం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆదిమూలం మాట్లాడుతూ.. నేటి తరానికి స్వేచ్ఛావాయువులను అందిస్తున్న వీర జవానులు, కన్న తల్లి, దేశాన్ని స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పుడమిని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ మొక్కను నాటి పెంచాలని పులుపునిచ్చారు. జెడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యుడు సుమన్‌కుమార్, ఎంపీపీ దివాకర్‌రెడ్డి, ఎంపీడీఓ గుణశేఖర్, ఏపీడీ సరిత, మాజీ ఎంపీపీ సుదర్శనరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ సారకాయలు, జేసీఎస్ కన్వీనర్ బాబు పాల్గొన్నారు.



నా మట్టి-నా దేశం ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం

అభయక్షేత్రంలో అన్నదానం

రేణిగుంట: శ్రీకాళహస్తి దేవస్థానం పాలక మండలి సభ్యుడు బుల్లెట్ జయశ్యాం రాయల్ జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం రేణిగుంట అభయక్షేత్రంలో 200 మంది దివ్యాంగులు, అనాథలకు అన్నదానం చేశారు. అంతకుముందుకు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. శ్రీకాళహస్తి దేవస్థానం సమీపంలోని జలవినాయకుని విగ్రహ ప్రాంగణంలో పేదలకు అన్నదానం చేశారు. అలాగే ఆయన శ్రీకాళహస్తి పట్టణంలోని ఆటోడ్రైవర్లకు దుస్తులను పంపిణీ చేశారు.

సాంస్కృతిక సంపదతోనే సనాతన ధర్మం

శ్రీకాళహస్తి: సనాతన ధర్మం వర్ధిల్లాలంటే సాంస్కృతిక సంపదతోనే సాధ్యమని కళారాధన వ్యవస్థాపకులు బద్రీనాథ్ తెలిపారు. మంగళవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో శ్రీరాధాకృష్ణ కళాక్షేత్రం ఆధ్వర్యంలో నిర్వహించిన నత్యప్రదర్శన ఆద్యంతం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందుకే వంద క్షేత్రాల్లో సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఇవ్వనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఐదో రోజు శ్రీకాళహస్తిలో కోట మండపం వద్ద ఈ నృత్య ప్రదర్శనలు నిర్వహించినట్లు చెప్పారు. ఆనంద కళా కేంద్రం గత మూడు నెలల ముందు హనుమాన్ చాలీసాను 108 సార్లు 101 మంది 14 గంటల 22 నిమిషాల 22 సెంకడ్లు ఆపకుండా పఠించడంతో గిన్నీస్‌రికార్డులో స్థానం సంపాదించామన్నారు. అదే తరహాలో ఇప్పుడు 22 రాష్ట్రాల్లో సుమారు 17వేల కిలోమీటర్లు నృత్య ప్రదర్శన ఇస్తూ గిన్నిస్ రికార్డు కోసం ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. ఐదో రోజు శ్రీకాళహస్తీశ్వరాలయంలో చేసినట్లు తెలిపారు.



నృత్యం చేస్తున్న చిన్నారులు

మువ్వన్నెల రెపరెపలు

నారాయణవనం: ఎంపీడీఓ కార్యాలయం, పోలీస్ స్టేషన్ వద్ద సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం జెండా ఎగురవేశారు. కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. జెడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యుడు సుమన్‌కుమార్, ఎంపీపీ దివాకర్‌రెడ్డి, ఎంపీడీఓ గుణశేఖర్, ఎస్ఐ పరమేష్ నాయక్, సుదర్శనరెడ్డి, ఉపాధి హామీ ఏపీడీ సరిత, డీసీసీబీ డైరెక్టర్ ఊరప్ప పాల్గొన్నారు.

పిచ్చాటూరు: ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ హెచ్ రేఖ, గ్రామ సచివాలయంలో సర్పంచ్ కేజీ రోస్ రెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ వెంకటేశ్వర్లు, పీహెచ్‌సీలో వైద్యాధికారి గాయత్రి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఎంపీడీఓ శ్రీనివాసులు, సింగిల్ విండో చైర్మన్ కేటీ హరిశ్చంద్రా రెడ్డి పాల్గొన్నారు.

నాగలాపురం: మండలంలో జరిగిన స్వాతంత్య్ర వేడుకల్లో సర్పంచ్ సుధా చిన్నదొరై, పార్టీ మండల కన్వీనర్ అపరంజిరాజు, ఎంపీపీ సింధూ, వైస్ ఎంపీపీ కుమారి పాల్గొన్నారు.

సత్యవేడు: ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీపీ వి.ప్రతిమ, జెడ్పీటీసీ సభ్యురాలు విజయలక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కోర్టు వద్ద శ్రీకాళహస్తి అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి కృష్ణప్రియ, రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ షేక్ జరీనా బేగం, సీఐ శివకుమార్ రెడ్డి, బాలుర గురుకుల పాఠశాల వద్ద శ్రీనివాసులు, పుదుకుప్పం హైస్కూల్ వద్ద భారతి జెండాను ఆవిష్కరించారు. ఎంఈఓ రవి, ఎంపీడీఓ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

బుచ్చినాయుడుకండ్రిగ: ఎంపీడీఓ నరసింహరావు, డీటీ శివయ్య, ఎంఈఓ రవీంద్రనాథ్, సీఐ విక్రమ్ ఆయా కార్యాలయాల్లో జెండా వందనం చేశారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్ అరణి విద్యానాథరెడ్డి, సుధాకర్, మాజీ సర్పంచ్ గురవయ్య పాల్గొన్నారు.

సత్యవేడు: శ్రీసిటీలోని బిజినెస్ సెంటర్ వద్ద డీఎస్పీ జగదీష్ నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. శ్రీసిటీ సెక్యూరిటీ సిబ్బంది కవాతు నిర్వహించారు. శ్రీసిటీ ఎండీ రవీంద్ర సన్నారెడ్డి తన సందేశంలో శ్రీసిటీ పారిశ్రామిక కుటుంబానికి స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అత్యుత్తమ దేశంగా మార్చడానికి , స్వేచ్ఛ, శాంతి, ఐక్యతతో జీవించేందుకు కంకణ బద్దులు కావాలని కోరారు. 20 మందికి అవార్డులు అందజేశారు. ఆరూరు గ్రామానికి చెందిన మహిళా బృందాల కోలాటాలు, సాంత్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. శ్రీసిటీ సెక్యూరిటీ, విజిలెన్స్ హెడ్ రమేష్, శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్(కస్టమర్ రిలేషన్) రమేష్ కుమార్ పాల్గొన్నారు.

వరదయ్యపాళెం: మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ పద్మప్రియ, ఎంపీడీఓ సుబ్రమణ్యం రాజు, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ గౌరిశంకరరావు, కదూరు సింగిల్ విండో కార్యాలయం వద్ద చైర్మన్ హరిబాబు రెడ్డి, సీఈఓ సంపత్, స్టేషన్ వద్ద ఎస్ఐ నాగార్జునరెడ్డి, పాండూరు హైస్కూల్ వద్ద హెచ్‌ఎం విమల కుమారి జెండాను ఆవిష్కరించారు.

కేవీబీపురం: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.



నారాయణవనం: జెండా వందనంలో ఎమ్మెల్యే ఆదిమూలం



శ్రీసిటీలో గౌరవ వందనం స్వీకరిస్తున్న డీఎస్పీ జగదీష్ నాయక్



పిచ్చాటూరు పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ వెంకటేశ్వర్లు



పిచ్చాటూరు: ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఎగుర వేస్తున్న ఎంపీపీ రేఖ



సత్యవేడులో జెండా ఎగుర వేస్తున్న ఎంపీపీ ప్రతిమ, జెడ్పీటీసీ విజయలక్ష్మి



బీఎన్‌కండ్రిగ: కళ్లివెట్టులో విద్యార్థుల విన్యాసాలు



కేవీబీపురం: వడ్డికండ్రిగలో..



నాగలాపురంలో..



వరదయ్యపాళెంలో ఎంపీపీ పద్మప్రియ

విస్తృతంగా సేవా కార్యక్రమాలు



మేర్లపాకలో విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు అందజేస్తున్న బియ్యపు పవిత్రారెడ్డి

ఏర్పేడు: మండలంలోని గ్రామాల్లో మంగళవారం స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలు జరిగాయి. మేర్లపాకలో పుష్పిత్ కర్మాగారం ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు, గ్లాసులను బియ్యపు మధుసూదన్‌రెడ్డి కుమార్తె బియ్యపు పవిత్రారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఆమె రూ.15 లక్షలతో కంపెనీ నిధులతో మురుగునీటి కాలువల నిర్మాణానికి భూమిపూజ చేశారు. మత్రిమంద వృద్ధాశ్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు మస్తాన్ ఆధ్వర్యంలో దుస్తులు, ఎంఎంఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో పండ్లు, పాలు అందజేశారు. మన్నసముద్రం ప్రాథమిక పాఠశాలలో మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. యువనేస్తం అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజులపాలెం ఎస్టీ కాలనీలో విద్యార్థులకు నోటు పుస్తకాలు వితరణ చేశారు. అలాగే యువనిర్మాణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆమందూరు ప్రాథమిక పాఠశాలలో రక్తదాన, ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సుమారు 25 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు హరినాథ్‌రెడ్డి, శంకరయ్య, పుష్పిత్ కంపెనీ సీఈఓ బలరామిరెడ్డి, యువనిర్మాణ్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు, యువనేస్తం అసోసియేషన్ వ్యవస్థాపకుడు మునిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న యువకులు